ఆర్టీసీ డిపోల్లో డ్రైవర్స్ డే

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌చార్జి ఆర్టీఓ అమర్‌నాథ్

దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్ – 2 డిపోలో డ్రైవర్స్ డే సందర్భంగా డ్రైవర్లకు గులాబీ అందించి శుభాకాంక్షలు తెల్పిన డిపో మేనేజర్ కృష్ణమూర్తి



డ్రైవర్లను సన్మానిస్తున్న మలక్‌పేట ట్రాఫిక్ ఎస్సై రాము

మూసారాంబాగ్‌లోని ఈస్ట్‌జోన్ ఆర్టీఓ కార్యాలయంలో ఉచిత నేత్రవైద్య శిబిరాన్ని ప్రారంభించి పరీక్షలు చేయించుకుంటున్న ఈస్ట్‌జోన్ ఆర్టీఓ లెక్కల కిష్టయ్య

రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సహారా స్టేట్స్‌కాలనీలో శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు

హయత్‌నగర్ బస్‌స్టాండ్‌లో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న డిపో మేనేజర్లు జలగం విజయ్, శ్రీనివాస్

ఎల్బీనగర్ : ప్రమాదరహితంగా వాహనాలు నడిపి ప్రజలను గమ్యస్థానాలకు చేర్చే గురుతర బాధ్యత డ్రైవర్లపై ఉందని దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్ – 2 డిపో మేనేజర్ కృష్ణమూర్తి, మలక్‌పేట్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్సై రాము అన్నారు. శుక్రవారం డ్రైవర్స్ డే సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ సిటీ డిపో, హైదరాబాద్ –2 డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఆర్టీసీ బస్సులు నడుపుతున్న డ్రైవర్లు, వాహనదారులకు గులాబీలు అందించారు. ఉత్తమ డ్రైవర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

దృష్టిలోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మలక్‌పేట : డ్రైవర్లు దృష్టిలోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈస్ట్‌జోన్ ఆర్టీఓ లెక్కల కిష్టయ్య సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మూసారాంబాగ్‌లోని తూర్పుజోన్ ఆర్టీఏ కార్యాలయం ఆధ్వర్యంలో డ్రైవర్లు, కార్యాలయ సిబ్బంది, దరఖాస్తుదారులకు ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహించారు. శ్రీసాయి నేత్రాలయ కంటి దవాఖాన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈస్ట్‌జోన్ ఆర్టీఓ లెక్కల కిష్టయ్య మాట్లాడుతూ.. చూపు సరిగ్గా ఉంటేనే డ్రైవింగ్ చేయగలరని, సుదూర ప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు 15, 20 రోజుల పాటు కంటిన్యూగా డ్రైవింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రతియేట ఈస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయంలో పరీక్షలు చేయించటం జరుగుతుందన్నారు. డ్రైవర్లు రెండు, మూడు నెలలకోసారి నేత్రవైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీసాయి నేత్రాలయ దవాఖాన వైద్యులు, ఎంవీఐలు రమేశ్‌బాబు, బలరాం, రాధిక, నరేంద్రపాల్‌సింగ్, గంట రవీందర్, ఏఎంవీఐలు రజని, అఫ్రఫ్‌ఖాన్, మధుసూదన్‌రెడ్డి, జాన్, ఏఓలు ప్రవీణ్‌కుమార్, అంజుం, మధుకర్, క్లర్క్‌లు గౌస్, వినయ్, అరుణ్, విజయలక్ష్మి, మహేశ్వరి, శ్రీకాంత్, విజయ, అరుణ, శైలజ, రజని, డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రమాదాల బారినపడుతున్న వారిలో మైనర్లు, యువతే ఎక్కువ

మలక్‌పేట : ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన మైనర్లు, యువత ఎక్కువ ఉన్నారని ట్రాఫిక్ ఎస్సై రాము అన్నారు. డ్రైవర్స్ డేను పురస్కరించుకొని రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా దిల్‌సుఖ్‌నగర్ ఆర్టీసీ డిపో–1, 2 లో మలక్‌పేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోటార్ వెహికిల్ యాక్ట్ 1988, 2019పై అవగాహనను కల్పించారు. 33 ఏండ్లుగా ప్రమాదాలు లేకుండా డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లను సన్మానించారు. ట్రాఫిక్ ఎస్సై రామస్వామి, ట్రాఫిక్ సిబ్బంది, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మన్సూరాబాద్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ డ్రైవింగ్ పరీక్ష విధాన ప్రాంగణ ఇన్‌చార్జి ఆర్టీఓ అమర్‌నాథ్ సూచించారు. జాతీయ భద్రత మాసోత్సవాల్లో భాగంగా నాగోల్ ఆర్టీఓ కార్యాలయం డ్రైవింగ్ పరీక్ష ప్రాంగణంలో నాగోల్ నాగార్జున స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. 'ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం– రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం' నినాదంతో ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు బైకు, కార్లు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించేలా చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఎంవీఐలు శ్రీధర్, అభిలాష్, వేణు, ఏఎంవీఐ ప్రసాద్ పాల్గొన్నారు.

రక్తదానం..ప్రాణదానం

రక్తదానం చేయడమంటే ప్రాణాలను నిలబెట్టడమే అని రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డా. పెండెం కృష్ణకుమార్ తెలిపారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ గోల్డెన్ జూబ్లీని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సహారా స్టేట్స్ కాలనీ కమ్యూనిటీ హాల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. 103 మంది కెమిస్ట్స్ హాజరై రక్తదానం చేశారు. వారికి సర్టిఫికెట్లు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా జ్యూట్ బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో సహారాస్టేట్స్‌కాలనీ మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ఎస్. సత్యనారాయణ, కోశాధికారి కె. మహేందర్‌రెడ్డి, సభ్యులు నరేందర్ రెడ్డి, కస్తూరి శ్రీనివాస్, టి. వేణు, సాయినాథ్, పి. శ్రీనివాస్, వెంకటేష్, గోపి, ప్రవీణ్, బిక్షపతి, గణేశ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అభినందనీయం

హయత్‌నగర్ :ప్రమాదాల నివారణలో డ్రైవర్ పాత్ర కీలకమని హయత్‌నగర్ డిపో–1, డిపో–2 మేనేజర్లు జలగం విజయ్, శ్రీనివాస్ అన్నారు. డ్రైవర్స్ డే సందర్భంగా హయత్‌నగర్ డిపో–1, డిపో–2 లకు చెందిన ఉద్యోగులతో హయత్‌నగర్ డిపో నుంచి బస్ స్టాండ్ వరకు ర్యాలీ తీశారు. విజయవాడ జాతీయ రహదారిపై డ్రైవింగ్ చేస్తున్న ప్రతి ఒక్క వాహన డ్రైవర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. డ్రైవర్లకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. సహాయ మేనేజర్లు విజయకుమారి, రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, సయ్యద్, మైస నరేశ్ పాల్గొన్నారు.

'పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్నారు'

ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు, ఫోర్త్ సిటీ బాధితులు

కందుకూరు : ఫోర్త్‌సిటీ బాధిత రైతులకు అండగా ఉంటామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో బాధిత రైతులతో సమావేశం నిర్వహించిన అనంతరం భూ పోరాట కమిటీని నియమించారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తుందని, బడా వ్యాపారులకు కొమ్ముకాస్తు పబ్బంగడుపడానికి ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఫోర్త్ సిటీకి రోడ్డు వేయడానికి అమాయక రైతుల దొరికారా.. అని ప్రశ్నించారు.రూ.50 నుంచి రూ. 90 లక్షలు ఎకరానికి చెల్లించి చేతులు దులుపుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఎకరాకు రూ.2 కోట్ల పైన పలుకుంతుందని పేర్కొన్నారు. అనంతరం భూ పోరాట కమిటీ జిల్లా కన్వీరుగా దుబ్బాక రాంచందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా వెంకటేశ్ గౌడ్,బాల్కం తిరుపతి,చంద్రయ్య, లింగం, సురేశ్, శాంతమ్మ, శ్రీనివాస్, శ్రీరాములు, ఎంపికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనరు యాదయ్య, మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్,రఘు, శ్రీను, పెంటయ్య, శివశంకర్,జగన్, మధుసూదన్‌రెడ్డి,కవిత, రావుల జంగయ్య,పెంటయ్య పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

కందుకూరు : జాతీయ బాలికల దినోత్సవాన్ని మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం సీడీపీవో శాంతి శ్రీ పాల్గొన్నారు. బాల్య వివాహాలు నేరమని, ఆపదలో ఉన్నప్పుడు 100 కు కాల్ చేయాలని సూచించారు. బాలికలతో కేక్ కట్ చేయించి, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి., అనిత, సూపర్ వేజర్లు శ్రీలత, ఇందిర, సబిత, ప్రభుత్వ దవాఖాన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

ఆర్కేపురం, జనవరి 24 : ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే సీపీఎం 4వ మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం ఎన్టీఆర్ నగర్ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో క్యాంపేయిన్ నిర్వహించారు. సరూర్‌నగర్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న, శాఖ కార్యదర్శి గోపీ నాయక్ మాట్లాడుతూ .. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కేంద్రంలో బీజేపీ,

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు కార్మికులు, ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేసి అవినీతికి పాల్పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో పద్మ, రాంచందర్, వినోద్ పాల్గొన్నారు.

వర్గీకరణ అమలుకు ఉద్యమించాలి

మాదన్నపేట చంద్రయ్య హాట్స్‌లో లక్షడప్పులు, వేల గొంతుల సన్నాహక కార్యక్రమంలో పాల్గొన్న యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి రెడ్డిపాక రవి మాదిగ

సైదాబాద్, జనవరి 24 : లక్ష డప్పులు, వేల గొంతుల సన్నాహక సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మాదన్నపేట చంద్రయ్య హాట్స్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కళామండలి అధ్యక్షుడు మలేపాక అనిల్ మాదిగ, తెలంగాణ డప్పిస్ట్ అధ్యక్షుడు మహంకాళి శ్రావణ్, కాసర్ల అజయ్ కళాకారులు డప్పుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి బొర్ర బిక్షపతి మాదిగ, మల్లికార్జున్ మాదిగ, యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి రెడ్డిపాక రవి మాదిగ, విష్ణు మాదిగ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ చేపట్టిన లక్షడప్పులు, వేల గొంతుల సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రయ్య మాదిగ, ప్రసాద్ మాదిగ, ఈశ్వరయ్య మాదిగ, భూమయ్య, శ్రీనివాస్, సుజాత మాదిగ, వెంకటయ్య, యాదయ్య, సుమన్, ప్రదీప్ మాదిగ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

రోడ్డు అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యతలో రాజీపడకుండా పనులు చేయాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్‌సీహెచ్ కాలనీ ఖుబ్బ మసీదు నుంచి రోజ్‌ల్యాండ్ కాలనీ వరకు చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో వాహనదారులు, కాలనీవాసులు ఇబ్బందులు పడుతుండటంతో కొత్తరోడ్డును వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, కాలనీవాసులు ముజీబ్, అరుణ పాల్గొన్నారు.

- సైదాబాద్

విద్యార్థినిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

ఎల్బీనగర్, జనవరి 24: విద్యార్థినిపై గుర్తు తెలియని వ్యక్తులు బ్లేడ్‌తో దాడి చేశారు. ఈ ఘటన చైతన్యపురి పీఎస్ పరిధిలోని వాసవి కాలనీలో చోటు చేసుకున్నది. సీఐ వెంకటేశ్వర్‌రావు తెల్పిన వివరాల ప్రకారం.. కర్ణాటకకు చెందిన నితిన్ జోషి, మంజు జోషి దంపతుల కుటుంబం ఆర్కేపురంలోని వాసవి కాలనీలో ఉంటుంది. వీరికి ఐదుగురు ఆడపిల్లలు. వారి రెండో కుమార్తె ఎస్ఆర్ గాయత్రి జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి కాలేజీకి నడుచుకుంటూ వెళ్తుండగా.. ఇద్దరు గుర్తు తెలియని యువకులు అడ్డగించి బ్లేడ్‌తో చేతిపై దాడి చేశారు. యాసిడ్‌తో దాడి చేసేందుకు యత్నించారు. వారి నుంచి చేతిని విడిపించుకుని కళాశాలకు పరుగెత్తిన విద్యార్థినిని చూసి కళాశాల వారు పోలీసులకు సమాచారం అందించి, దవాఖానకు తరలించారు. విషయం విద్యార్థిని సోదరికి తెలుపగా.. ఆమె తండ్రికి విషయం తెలిపింది. తండ్రి నితిన్‌జోషి పీఎస్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని ఎల్బీనగర్ జోన్ అదనపు డీసీపీ కోటేశ్వర్‌రావు, ఏసీపీ కృష్ణయ్య, సీఐ వెంకటేశ్వర్‌రావుతో కలిసి సందర్శించారు. సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

సమస్యలను డీసీ సుజాతకు వివరిస్తున్న కార్పొరేటర్ రాధాభీరజ్‌రెడ్డి

ఆర్కేపురం, జనవరి 24 : డివిజన్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాలనీ వాసులతో కలిసి సరూర్‌నగర్ ఉప కమిషనర్ సుజాతను కలిసి పలుసమస్యలను వివరించారు. కాలనీల్లో రోడ్లు, పార్కులు, జిమ్‌లను ఏర్పాటు చేసే అంశాలను డీసీ దృష్టికి తీసుకెళ్లారు అభివృద్ధి పనుల విషయంలో కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అభివృద్ధికి ఆటంకం కలుగకుండా పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

హయత్‌నగర్, జనవరి 24 : ఓ యువతి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పీఎస్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హయత్‌నగర్‌లోని బొమ్మలగుడి, రాజరాజేశ్వరి కాలనీలో నివాసముంటున్న ఉడుగు మల్సూర్ దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. కూతురు ఉడుగు శైలు టైలరింగ్ పనులు చేస్తుంది. 16న ఉదయం 11 గంటలకు వెళ్లి సాయంత్రానికి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు శైలు ఆచూకీ కోసం షాపు వద్దకు వెళ్లగా అది మూసి ఉన్నది. కూతురు సెల్‌కు ఫోన్ చేయగా గుర్తుపట్టి స్విచ్ఛాఫ్ పెట్టింది. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా దొరకలేదు. తండ్రి మల్సూర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ కౌన్సిల్ చివరి సమావేశం.. రచ్చరచ్చ

బడంగ్‌పేట కౌన్సిల్ సమావేశం

బడంగ్‌పేట : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ చివరి సమావేశం శుక్రవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతలో నిర్వహించారు. సమావేశం రచ్చ రచ్చ మారింది. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పంపిన ప్రపోజల్ ఎజెండాలో ఎందుకు పెట్టలేదని బీఆర్ఎస్ కార్పొరేటర్లు అర్జున్ తదితరులు మేయర్ అడిగారు. ఎజెండా పూర్తి అయిందని చెప్తునే అవగాహన ఉండి పంపారా, లేక పంపారా.. అని మేయర్ అనడంతో బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేను ఎలా అవమానిస్తారని మేయర్‌ను నిలదీశారు. దీంతో వివాదం ముదిరింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల నీవు ఎస్సీ అయితే కేసు పెట్టుకోపో చూసుకుందామని ప్రభాకర్ రెడ్డి అనడంతో సమావేశంలో గందరగోళం నెలకొన్నది. కార్పొరేటర్ అర్జున్ కౌన్సిల్ సమావేశంలో కింద కూర్చొని నిరసనకు దిగాడు. ప్రభాకర్ రెడ్డి అహంకారంతో మాట్లాడిన తీరును కౌన్సిల్ సభ్యులందరు ఖండించారు. చివరకు మేయర్ అర్జున్‌కు క్షమాపన చెప్పారు. తర్వాత ప్రభాకర్ రెడ్డి క్షమాపన చెప్పడంతో వివాదానికి తెరపడింది. అనంతరం ఎజెండాలో ఉన్న అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. రూ.63కోట్లకు నిధులకు సంబంధించిన పనులు చేపట్టనున్నారు. కౌన్సిల్‌లో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లను అధికారులు, కాంట్రాక్టర్లు సన్మానించారు. కార్యక్రమంలో కమిషనర్ సరస్వతి, అధికారులు నాగేశ్వర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, వంకాయల యాదగిరి, జ్యోతి, నర్సింహ రాజు, కార్పొరేటర్లు పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, మాదురి వీరకర్ణారెడ్డి, యాతం పవన్ కుమార్ యాదవ్, శికుమార్, రామిడి కవిత రాంరెడ్డి, బీమిడి స్వప్న జంగారెడ్డి, సూర్ణ గంటి అర్జున్, లిక్కి మమత కృష్ణారెడ్డి,సంతోష్ శ్రీనివాస్ రెడ్డి, శోభా ఆనంద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, పద్మ, ఏనుగు రాంరెడ్డి, జనిగ భారతమ్మ, దడిగ శంకర్, ఇంద్రసేన, ఎర్ర మహేశ్వరి జైయింద్, బండారి మనోహర్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, నిమ్మల సునిత శ్రీకాంత్ గౌడ్, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న మున్సిపల్ పాలన

- కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గ్రేటర్‌లో విలీనానికి రంగం సిద్ధం ?
- ఈ నెల 27 నుంచి ప్రత్యేక అధికారుల పాలన
- కొత్త నాలుగు మున్సిపాలిటీలతో కార్పొరేషన్ చేయనున్నారా?
- కార్పొరేషన్ల విలీనంపై జోరుగా కొనసాగుతున్న చర్చ

బడంగ్‌పేట : నేటితో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీ పాలనకు నేటితో తెరపడనున్నది. కార్పొరేటర్ల పాలన పోయి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనున్నది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఉన్న సిబ్బంది వివరాలు, సొంత భవనాలు,విస్తీర్ణం, ఆదాయ వనరుల వివరాలను సంబంధిత అధికారులతో తీసుకున్నారు. జనాభా, ఓటర్లు , వార్డులు, డివిజన్ల వివరాలను తీసుకున్నారు. చెరువులు, పార్కులు, కుంటలు, కమ్యూనిటీ హాల్స్, శ్మశాన వాటికలు, ప్లేగ్రౌండ్స్ పూర్తి వివరాలు మున్సిపల్ అధికారులు తమ పైఅధికారులకు అందజేశారు. పైఅధికారుల హడావుడి చూస్తుంటే ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గ్రేటర్‌లో విలీనం చేయడం ఖాయం అయిన్నట్లు తెలుస్తున్నది. జనవరి 25తో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పాలన కాలం ముగుస్తున్నది. వీరి పాలన ముగుస్తుండటంతో 27 నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగనున్నది. రంగారెడ్డి జిల్లాలో 13 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లు ఉన్నాయి. ఔటర్ లోపల ఉన్న తుక్కుగూడ, జల్‌పల్లి, శంషాబాద్, పెద్ద అంబర్ పేట, తుర్కయంజాల్, ఆదిబట్ల, నార్సింగ్, మణికొండ, కార్పొరేషన్లు మీర్‌పేట, బడంగ్‌పేట, బండ్లగూడ జాగీరు కార్పొరేషన్లు మున్సిపాలిటీలో విలీనం చేయడానికి రంగం సిద్ధం చేశారు. ఔటర్ అవతల ఉన్న ఇబ్రహీంపట్నం, శంకర్‌పల్లి, షాద్‌నగర్, కొత్తూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. మహేశ్వరం, కందుకూరు, కడ్తాల్‌ను కొత్త మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కందుకూరు, కడ్తాల్ నా లుగు మున్సిపాలిటీలను కలిపి ఒక మున్సిప ల్ కార్పొరేషన్ చేయడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మిగిలిన పనులకు శుక్రవారం శంకుస్థాపన చేయాలని హడావుడి మొదలైంది.

అనుమానానికి త్వరలో ఎండ్‌కార్డు..

కార్పొరేటర్ల అనుమాలనకు త్వరలో ఎండ్ కార్డు పడనున్నది. మరోసారి కార్పొరేషన్లకు , మున్సిపాలిటీలకు యథావిధిగా ఎన్నికలు కొనసాగుతాయని ఆశపడ్డారు. కొంత మంది కార్పొరేటర్లు మరోసారి కార్పొరేటర్లుగా గెలిపించాలని కాలనీల్లో గెట్ టుగెదర్ కార్యక్రమాలతో బిజీబిజీగా ఉంటున్నారు. కాలనీ అసోసియేషన్ల నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి ప్రదక్షిణలు మొదలు పెట్టారు. ఈ ఒక్కసారి యథావిధిగా ఎన్నికలు జరుగుతాయని ఓటర్ జాబితాలలో ఓట్లను సైతం లెక్క బెట్టుకునే పనిలో పడ్డారు. కాలనీల్లో సమావేశాలు పెట్టి హామీలివ్వడం మొదలు పెట్టారు. ఇటీవల ప్రభుత్వంలో వస్తున్న మార్పులను చూసి కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్‌లో విలీనం చేస్తారన్న ప్రచారం ఊపు అందుకున్నది. దీంతో నాయకులు డైలామాలో పడ్డారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు.

కార్పొరేటర్లకు గ్రేటర్ జ్వరం..

కార్పొరేటర్లకు గ్రేటర్ జ్వరం పట్టుకున్నది. ఈ ఒక్కసారి ఉంటే బాగుండని ఒకరితో ఒకరు చర్చలు పెట్టుకుంటున్నారు. నేటితో పాలన ముగుస్తున్నది. ప్రత్యేక అధికారులు వచ్చిన తమకనుసంధానంలో పనిచేయవలసిందేనని కొందరు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ అవకాశాలు రావేమోనని మరి కొందరు ఆందోళనలో ఉన్నారు. గ్రేటర్‌లో మున్సిపాలిటీలు విలీనం చేస్తే రాజకీయ నిరుద్యోగం ఏర్పడుతుందని మరి కొంత మంది కార్పొరేటర్లు అభిప్రాయపడుతున్నారు. ఇంత కాలం జల్సాగా గడిపిన నాయకులు నేటితో పాలన ముగుస్తుందని బాధ పడిపోతున్నారు. శుక్రవారం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి లెక్కలు చూసుకున్నారు. మరోసారి అవకాశం వస్తుందో రాదోనని ఆందోళనలో పడ్డారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్ : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ – 8 డీఈ టి. విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ మలక్‌పేట ఫీడర్ పరిధిలో ఉదయం 11 : 30 నుంచి 12 గంటల వరకు, 11కేవీ చంచల్‌గూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10 : 30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ జడ్జెస్ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 : 30 నుంచి 3 గంటల వరకు, 11 కేవీ చావునీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 : 30 నుంచి సాయంత్రం 4 : 30 గంటల వరకు ఆయా ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్కేపురం : హనుమాన్‌నగర్, పెద్దఅంబర్‌పేట్ టౌన్, గణేశ్ నగర్ (కుంట్లూరు), శివం హిల్స్, మదర్‌డెయిరీ 11 కేవీ ఫీడర్ పరిదిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం తెలిపిన ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. హనుమాన్‌నగర్ 11 కేవీ ఫీ డర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల వరకు హనుమాన్‌నగర్ రోడ్డు నం.1 టూ 6, పాకాల ప్లాజా, ఎల్లమ్మ ఆలయం, అపోలో అకాడమీ, మీ సేవా ప